తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం ప్రజల కోసం

సమాజం కోసం
ప్రజల గొంతుక
సత్యం మా లక్ష్యం

శనివారం, 5 సెప్టెంబర్ 2026 | A4 డిజిటల్ దినపత్రిక | www.tmedia.in | 24/7 వార్తలు

## పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నర్సింగ్ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకుని, ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించాలనుకునే అభ్యర్థులకు ఇది ఒక సువర్ణావకాశం. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (NTRUHS), ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2026-27) గాను రెండేళ్ల పోస్ట్-బేసిక్ బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సులో కన్వీనర్ కోటా కింద ప్రవేశాల కోసం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నర్సింగ్ వృత్తిలో స్థిరపడాలనుకునే పురుషులు, మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.




### ముఖ్యమైన తేదీలు

- **దరఖాస్తుల ప్రారంభం:** సెప్టెంబర్ 4 ఉదయం 11 గంటల నుంచి
- **చివరి తేదీ:** సెప్టెంబర్ 15 సాయంత్రం 4 గంటల వరకు

### అర్హతలు & వయోపరిమితి

- ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత
- GNM కోర్సు పూర్తి
- రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్
- MPHW చేసినవారు అనర్హులు
- డిసెంబర్ 31 నాటికి కనీసం 21 ఏళ్లు (గరిష్ఠ వయోపరిమితి లేదు)

### దరఖాస్తు రుసుము

- బీసీ / ఎస్సీ / ఎస్టీ : రూ. 2,000
- ఇతర (OC) : రూ. 2,500

(బ్యాంకు ఛార్జీలు అదనంగా ఉంటాయి)

### దరఖాస్తు ప్రక్రియ

- అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే
- విద్యార్హత, నర్సింగ్ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి

### సహాయక నంబర్లు (ఉ.10 నుంచి సా.6 వరకు)

- సాంకేతిక సమస్యల కోసం: 9000780707, 8008250842
- నియమ నిబంధనల సందేహాల కోసం: 8978780501, 9391805245

## ఒంటి కాలితో గెంతుతూ రోజూ బడికి ..

**చదువంటే ఆమెకు జీవితం..**



**పట్టుదలతో ప్రతిబంధాలను అధిగమించిన చిన్నారి రాగిణి**

చదువుకోవాలన్న సంకల్పం ఉంటే ఎన్ని కష్టాలనైనా అధిగమించవచ్చని ఉత్తర్‌ప్రదేశ్‌లోని బలియా జిల్లాకు చెందిన ఏడేళ్ల చిన్నారి రాగిణి నిరూపిస్తోంది. రాగిణికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి పలువురి హృదయాలను కదిలిస్తోంది. ఓ కాలు దెబ్బతిన్నప్పటికీ.. ప్రతిరోజూ దాదాపు 400 మీటర్ల దూరాన్ని ఒంటికాలిపై గెంతుతూ పాఠశాలకు వెళ్తోంది.

### పాఠశాలకు వెళ్లడం ఓ సవాల్..

రాగిణికి కేవలం ఆరు నెలల వయసున్నప్పుడు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె కాలు తీవ్రంగా దెబ్బతింది. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో తగిన చికిత్స అందించలేకపోయారు. ప్రస్తుతం రాగిణి స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతోంది. ఊతకర్ర లేకుండా.. ప్రతిరోజూ ఒంటికాలిపై గెంతుకుంటూ బడికి చేరుకుంటోంది. మార్గమధ్యలో ఆగి విశ్రాంతి తీసుకుంటూ అయినప్పటికీ చదువుకోవాలన్న ఆసక్తితో కొనసాగుతోంది. ఆమె రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

## మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో 149 పోస్టులు..

**ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక**

గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, మహబూబ్‌నగర్ 2026 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా 149 జూనియర్ రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర ఫ్యాకల్టీ ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటికి రాతపరీక్ష లేకుండానే కేవలం ఇంటర్వ్యూ ద్వారా మాత్రమే ఎంపిక చేస్తారు. అర్హులు, అనుభవం ఉన్నవారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.




### ఖాళీల వివరాలు (మొత్తం 149)

- ప్రొఫెసర్ – 8
- అసోసియేట్ ప్రొఫెసర్ – 19
- అసిస్టెంట్ ప్రొఫెసర్ – 62
- ట్యూటర్ – 10
- జూనియర్ రెసిడెంట్ (JR) – 50

### అవకాశం ఉన్న విభాగాలు

అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, పీడియాట్రిక్స్, డీవీఎల్, సైకియాట్రీ, రెస్పిరేటరీ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, ఆప్తాల్మాలజీ, ఓబీజీ, అనస్థీషియాలజీ, రేడియో డయాగ్నసిస్, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.

### అర్హతలు & వయోపరిమితి

- పోస్ట్‌ను బట్టి ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ
- సీనియర్ పోస్టులకు బోధన/పరిశోధన అనుభవం
- తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్
- వయసు: ప్రొఫెసర్/అసోసియేట్/అసిస్టెంట్‌కు 69 లోపు ట్యూటర్, JRలకు 45 లోపు

### ఎంపిక విధానం

- అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్, JRలకు పీజీ (ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ) లేదా ఎంబీబీఎస్ మార్కుల ఆధారంగా ఎంపిక.
- ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్‌లకు బోధన అనుభవం.
- స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం.

### నెలవారీ జీతం

- ప్రొఫెసర్ – రూ. 1,90,00
- అసోసియేట్ ప్రొఫెసర్ – రూ. 1,50,00
- అసిస్టెంట్ ప్రొఫెసర్ – రూ. 1,25,00
- ట్యూటర్ – రూ. 55,000
- జూనియర్ రెసిడెంట్ – రూ. 46,000

### దరఖాస్తు విధానం

- వెబ్‌సైట్: www.gmcmbnr-ts.org
- ఫారమ్ డౌన్‌లోడ్ చేసి, ఒరిజినల్
- సర్టిఫికెట్లు, రెండు జిరాక్స్ సెట్లు తీసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలి.

### ముఖ్యమైన తేదీలు

- ఇంటర్వ్యూకు చివరి తేదీ: సెప్టెంబర్ 15
- ఫలితాలు: సెప్టెంబర్ 17
- విధుల్లో హాజరు కావాల్సిన తేదీ: సెప్టెంబర్ 30